# 22

# నిరుత్సాహానికి దేవుని పరిష్కారము

## (11:1-7)

విశ్వాసాన్ని గురించిన గొప్ప అధ్యయాన్ని ఇవ్వడానికి మాత్రమే హెబ్రీయులకు వ్రాయబడలేదు గాని, ఈ పత్రిక అసలు పాఠకులకు కొదువగా ఉన్న విశ్వాసం గురించి వారికి వ్రాస్తున్నాడు. ఆ పాఠకులు నిరుత్సాహపడి ఇక విడిచిపెట్టేయాల్సిందే అన్న భావనలోకి వచ్చారు. వారికి విశ్వాసం అవసరం (చూడు 10:38). "మాకు దేవునియందు విశ్వాసం ఉంది – కానీ ఇంకా మాకు సమస్యలుంటూనే ఉన్నాయి!" అని వారు చెప్తుండవచ్చు. ఇప్పుడు 11వ అధ్యాయమునకు వస్తున్నాము. ఇక్కడ దైవావేశిత గ్రంథకర్త అసలు విశ్వాసం అంటే ఏమిటో వారికి (మనకూ) చెప్తున్నాడు.

హెబ్రీయులకు 11లో "నిరుత్సాహానికి దేవుని పరిష్కారం" కనబడుతుంది. ఈ అధ్యాయం విశ్వాసపు వివరణతో ప్రారంభమవుతుంది. ఈ వివరణలో ఎన్నో ప్రాముఖ్య సత్యములు కనబడుతున్నాయి. అయితే, నిజమైన విశ్వాసం అంటే, "అదృశ్యమైన వాటిని చూడడం" అన్న సత్యం మీదనే ప్రధానంగా దృష్టి పెడుతున్నాము. ఈ లోకమును అతీతంగా క్రైస్తవుడు చూడగలడని మిగతా వాక్య భాగాలు నొక్కి చెప్తున్నాయి (రోమీయులకు 1:20; 8:24, 25; 15:21). విశ్వాస నేత్రముల ద్వారా మనం చూడగలమని 11వ అధ్యాయంలో మనం నేర్చుకుంటున్నాము (1, 3, 7, 9, 10, 13, 27 వచనాలు). అదృశ్యమైన దానిని చూడడం ద్వారా మనం వీటిని చూడగలుగుతున్నాము ...

- ఆత్మీయ సంగతుల సత్యత మరియు ఇవి భౌతిక, తాత్కాలిక విషయాలకంటే మరింత ప్రాధాన్యంగలవిగా చూస్తున్నాము.
- పలు సందర్భాల సత్యత (అప్పుడు మనం లేకపోయినా) దేవుడు వాటిని ప్రేరేపించాడు. ఆ సందర్భాలనుండి మనం నేర్చుకునే పాఠములను చూడగలుగుతున్నాము.
- ఆ వాగ్దానముల నెరవేర్పు భవిష్యత్తులోనుండేది అయినా ఆ వాగ్దానముల నిశ్చయతను మనం ఇక్కడ చూస్తున్నాము.

సమస్తమును ఎరిగి, అబద్ధమాడజాలని దేవుని చేత ప్రేరేపించబడిన వాక్యం మీదనే అదృశ్యమైన వాటిని చూడడం అనే విశ్వాసం ఆధారపడియుంది.

### నిజమైన విశ్వాసపు వివరణ (11:1-3, 6)

**రుజువు మరియు సమ్మతి (11:1-3)**

1వ వచనంలోని "రుజువు" అను పదము (*hupostasis*) అను గ్రీకు పదంనుండి వచ్చింది. దీనికి "తట్టుకుని నిలబడడం" అని అర్థం. కష్టములు, విపత్కర పరిస్థితులలో

తట్టుకుని నిలబడడం (సహించడం)ను సూచిస్తుంది.[1] "ఋజువు" అనే పదం "దృఢ విశ్వాసం" అను అర్థాన్ని యిస్తుంది (చూడు KJV). ఈ పదం సాధారణంగా న్యాయస్థానములలో ఉపయోగించబడుతుంది. వాక్యంలోని విశ్వాసం కేవలం గుడ్డి నమ్మకం కాదు. "సాక్ష్యములు లేని నమ్మకం" కూడ కాదు ఇది "అనుకుంటున్నాము" అనే అనుభూతివలన కలిగిందికాదు. ఇది "రుజువులు కలిగిన స్థిరమైన విశ్వాసం." ఇది దేవుని సొంత సాక్ష్యముపై ఆధారపడి యుంది.

"దానిని బట్టియే" అన్న మాటతో 2వ వచనం ప్రారంభమవుతుంది. అంటే, "ఆ విశ్వాసమును బట్టియే." ఈ వాక్యంలో చెప్పబడిన వారే ఈ "పెద్దలు," "సాక్ష్యము పొందడం" అనేది ఈ అధ్యాయంలోని ఒక ఆలోచన. 2వ వచనంలోని "సాక్ష్యము పొందడం" (*martureo*) అనే పదం 4వ వచనంలో వాడబడిన "దేవుని చేత సాక్ష్యము పొందడం" అన్న అర్థంలో వాడబడింది. అనగా వీరు దేవుని చేత నిర్ధారించబడ్డారు. వారు నిజ విశ్వాసమును చూపించినందుకు దేవుని చేత బహుమానం పొందారు. దేవుని సంతోషపర్చుటకు ఇటువంటి విశ్వాసాన్ని చూపించాలని హెబ్రీ అసలు పాఠకులు బోధింపబడ్డారు. మనకూ ఇదే బోధ చేయబడుతుంది.

అదృశ్యమైనవాటిని చూచే విశ్వాసం గురించిన ఉదాహరణ 3వ వచనంలో చెప్ప బడింది. పాత నిబంధనలోని ప్రముఖ వ్యక్తులు, సందర్భాలను గురించిన సమీక్షను 11వ అధ్యాయంలో చూస్తున్నాము. ఆదికాండము 1:1 కంటే మరింత మంచి ఆరంభం మనకు ఎక్కడ కనబడుతుంది? దేవుడు *పలకగానే*, విశ్వం ఉనికిలోకి వచ్చింది (ఆదికాండము 1; కీర్తనలు 33:6). ఇది మనకు ఎలా తెలుసు? ఎలాగంటే ఆయన మనకు చెప్పారు గనుక. ఆయన వాక్యమందలి విశ్వాసం ద్వారా మనకు ఇది తెలుసు.

**అవసరత మరియు స్వభావం (11:6)**

నిజమైన విశ్వాసం యొక్క అవసరత 6వ వచనంలో చెప్పబడింది ("అసాధ్యము," "నమ్మవలెను" అన్న పదాలను గమనించండి). అలాగే నిజవిశ్వాసపు స్వభావం గురించి కూడ మనకు కనబడుతుంది. దేవుడు ఉన్నాడని ఆయన ఫలము దయచేయువాడని మనం నమ్మాలి. "ఆయన్ను వెదకు వారికి" అన్న పదాన్ని నిర్లక్షం చేయకండి. "శ్రద్ధగా వెదుకువారు" అని KJVలో ఉంది. మనం ఆయనకోసం వెదకాలని, ఆయన చిత్తాన్ని ఎరిగి, దాన్ని చేయాలని దేవుడు మననుండి కోరుకుంటున్నాడు. ఈ ఆలోచన ఈ అధ్యాయ ఉపోద్ఘాత మునకు సరైనది.

## నిజమైన విశ్వాసం నిరూపించుకొంది (11:4, 5, 7)

**నాల్గు చర్చనీయాంశములు**

నిజ విశ్వాసాన్ని నిరూపించిన పాత నిబంధన వ్యక్తుల సాదృశ్యముతో మిగిలిన అధ్యాయం అంతా చెప్పబడింది. ఒక్కో సాదృశ్యంలోని వివరణ విభిన్నంగా ఉంటుంది గాని, నాల్గు చర్చనీయాంశములు లేదా విషయాలు మాత్రం మరల మరల కనబడుతాయి. (1) దేవుడు ఒకరితో మాట్లాడుతాడు. దేవుడు చెప్పింది అద్భుతంగా విభిన్నంగా అన్పిస్తుంది

కానీ, అది మాత్రం నిజం. (2) దేవుడు ఎవరితో మాట్లాడాడో అతడు దానిని నమ్మాడు ఆయనయందు విశ్వాస ముంచాడు. పరిస్థితులేవైనా నమ్మకముంచాడు. (3) ఆ విశ్వాసాన్ని బట్టి, దేవుడు చేయమన్న పనిని, దాని పర్యవసానాలు ఏవైనా చేశాడు. దేవునియందు పూర్తి నమ్మకముంచాడు. (4) అతడు దేవున్ని సంతోషపెట్టాడు. దేవుడతనికి బహుమానమిచ్చాడు.

**ఆ చర్చనీయాంశములను గురించిన మూడు ఉదాహరణలు**

మొదటి మూడు ఉదాహరణలతో ఆ నాలుగు చర్చనీయాంశములను వివరిస్తాను. 4వ వచనం హేబెలు గురించి చెప్తుంది (చూడు ఆదికాండము 4:2-4). (1) ఏం చేయాలో దేవుడు కయీను, హేబెలుకు చెప్పాడు (వాక్యం నుండి "రాబట్టదగిన దానినుండి" దీనిని మనం తెలుసుకొనగలం). (2) హేబెలు దేవున్ని నమ్మితే, కయీను నమ్మలేదు. (3) హేబెలు దేవునికి విధేయత చూపిస్తే కయీను చూపించలేదు (ఆదికాండము 4:7; 1 యోహాను 3:12). (4) హేబెలు దేవునికి విధేయుడయ్యాడు కాబట్టి అతడు దేవుని చేత సాక్ష్యము పొందాడు (11:39; చూడు మత్తయి 23:35).

5వ వచనంలో కనిపించే ఉదాహరణ హనోకును గురించినది (ఆదికాండము 5:21-24). (1) దేవుడు హనోకుతో మాట్లాడాడు (హెబ్రీయులకు 1:1, 2లో వివక్షితార్థం ప్రకారం). (2) హనోకు దేవున్ని నమ్మాడు. అతడు విశ్వాసంచేత నడిచాడు. (3) అతడు దేవునికి విధేయత చూపించాడు. విశ్వాసం ద్వారా "నడిచాడు." నడవడం అనేది జీవన విధానాన్ని చూపిస్తుంది. దేవునితో నడచే జీవితాన్ని అతడు జీవించాడు. అదే 3½ శతాబ్దాల కాలం. (4) కాబట్టి అతడు దేవుని చేత అంగీకరింపబడ్డాడు. ఆదికాండము 5:24 యొక్క సెప్టూజంట్ (LXX) అనువాదం హనోకు దేవున్ని *సంతోషపెట్టాడు* అని చెప్తుంది. ఏలీయావలె అతడు మరణం పొందకుండ పరమునకు కొనిపోబడ్డాడు.

మూడవ ఉదాహరణ నోవహును గురించినది (7 వ.; ఆదికాండము 6-9). (1) దేవుడు నోవహుతో మాట్లాడాడు. అతడు దేవుని చేత హెచ్చరింపబడ్డాడు. అప్పటి కాలానికి జలప్రళయమును గురించిన హెచ్చరిక ఆశ్చర్యకరమైనదే. అసలు సంఘటనకు ముందు ఎంతో కాలానికే ఇది చెప్పబడింది. (2) నోవహు దేవున్ని నమ్మాడు: "విశ్వాసమును బట్టి ..." ఈ హెచ్చరిక ఎంత అసంబద్ధమైనదో అతనికి అర్థమైయుండకపోవచ్చు గాని, దేవుడు చెప్పాడు. అతడు నమ్మాడు. (3) నష్టమైనా గాని అతడు విధేయత చూపించాడు. (4) అతడు దేవుని చేత అంగీకరింపబడ్డాడు. అతని కుటుంబం రక్షింపబడింది. మరియు "విశ్వాసమును బట్టి కలుగు నీతికి వారసుడాయెను" (11:7). నీతికి గల స్వాస్థ్యమును అతడు పొందాడు.

## ముగింపు

మీరు నిరుత్సాహపరచబడినప్పుడు, "నిరుత్సాహానికి గల దేవుని పరిష్కారమును గురించి ఆలోచించండి." (1) దేవుడు చెప్తున్నదేమిటో వినండి. వాక్యమును చదవండి. ఆయన వాక్యం ప్రకటించబడునప్పుడు వినండి. సరిగ్గా వినండి. (2) దేవున్ని నమ్మండి. వాక్యంలో ఏదైనా వాగ్దానం ఉంటే, అది సరియైనదని, నిశ్చయము అని నమ్మండి. మీ జీవితాన్ని, మీ శాశ్వత ఆత్మను ఆయనకు అప్పగించండి. (3) ఫలితం ఏదయినా, దేవుడు చెప్పింది చేయండి, విడిచి పెట్టవద్దు. (4) నమ్మికయుంచి విధేయత చూపిస్తే, మీరు దేవుని చేత అంగీకరింపబడి,

ఆయన చేత బహుమానం పొందగలరు.

నిరుత్సాహానికి గల ఈ ఔషధం కొంతమందికి తేలికగానే కనబడుతుంది కానీ ఇదే సరైన మందు అని చెప్పడానికి నాలుగు వేల సంవత్సరాల చరిత్రను సరేక్షణచేసి హెబ్రీయులకు 11 అధ్యాయం చెప్తుంది. ఇటువైపున ఉంటున్న మనం రెండు వేల సంవత్సరాలను సరిపడా ఉదాహరణలను ఇయ్యగలగాలి.

---

సూచన

[1]W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 120-21.